# మనసు భాష్యాలు



పి.వి. రమణకుమార్

ఇంద్రపురి స్టుడియోలో దశకంఠా ప్రొడక్షన్ వారి చిత్రం ప్రారంభోత్సవ వేడుకలు ఘనంగా ఏర్పాటు చేయబడ్డాయి. అందుకోసం ప్రెస్ వారిని ప్రత్యేకంగా ఆహ్వానించడం జరిగింది. "కవరేజి అదిరిపోవా"లంటూ అందుకు కావలసిన గిఫ్టులు కూడా విలేకర్లకు ముందుగానే అందజేయబడ్డాయి.

ప్రెస్ గ్యాలరీలో కూర్చొని ఆతృతగా, తపనగా, యాంగ్జయిటీగా ఎదురుచూస్తున్నాడు కొత్తగా సినీ విలేకరి అవతారం ఎత్తిన విస్సు అనబడే విశ్వనాథం. విశ్వనాథం వివిధ పత్రికలలో దాదాపు వంద కథల వరకూ వ్రాసాడు. ఇక తన కథలకు వేదిక సినిమా రంగమేనని నిర్ణయించుకుని ఓ శుభముహూర్తాన తన దగ్గరి బంధువు అయిన బావ చలపతిని కలిసి 'సినిమాలకు కథ రాస్తా'నని, అందుకు సహకరించవలసిందిగా వేడుకున్నాడు. చలపతి సినిమా విలేకరిగా 'చిత్రవిచిత్రం' అనే ఒక సినిమా పత్రికలో పనిచేస్తున్నాడు. విస్సు మాటలకు చలపతి రూమ్ తలుపులు బద్దలయ్యేలా నవ్వాడు. బావ అంతలా ఎందుకు నవ్వుతున్నాడో అర్థంకాని విస్సు విస్తుపోయాడు. చలపతి నవ్వడం ఆపి విస్సూ ఫేసుకేసి జాలిగా చూస్తూ -

"అసలు ఇండస్ట్రీలో కథలెవరికి కావాలిరా? ప్రస్తుత రోజుల్లో సినిమా కథకులంటూ ఎవరూ లేరు. కథలు వాళ్లే అల్లుకుంటారు" అన్నాడు.

"మరి అన్ని సీనులు? డైలాగులు?..." బోలెడు ఆశ్చర్యంతో అడిగాడు విస్సు.

"అన్నీ వాళ్లే వ్రాసుకుంటారు. అప్పుడప్పుడూ కొందరు ఘోస్ట్ రచయితలను పెట్టుకుని రాయించుకుంటారు" చెప్పాడు చలపతి.

"మరి నా జీవిత ధ్యేయం... నా లక్ష్యం..." ఏదో చెప్పబోయాడు విస్సు.

"తొక్కలో ధ్యేయాన్ని తుంగలో తొక్కెయ్... వాళ్లకు రోజూ ఏదో విధంగా టచ్‌లో ఉంటే ఎప్పుడో ఒకప్పుడు ఏదో ఒక ఛాన్స్ ఇచ్చే అవకాశం ఉంది. నువ్విలా ఫిల్మ్‌నగర్‌కి చుట్టపు చూపుగా వచ్చి వెళ్లిపోతే ఇక అంతే సంగతులు..." సినిమా ట్రేడ్ సీక్రెట్ చెప్పాడు సినిమా విలేకరి చలపతి.

ఈసారి విస్సూ మరింత గట్టిగా చలపతి చేతులు పట్టుకుని - "నువ్వే ఎలాగైనా వాళ్లకు టచ్‌లో ఉండేట్టు చూడు బావా" అన్నాడు.

ఇలా సంచి నిండా కథల కాగితాలు పెట్టుకుని కాదు... ముందు నువ్వు కూడా మా 'చిత్రవిచిత్రం' సినిమా పత్రికలో రిపోర్టర్‌గా చేరు. పత్రిక వాళ్లు సేలరీ సరిగా ఇవ్వకపోయినా ఈ సినిమా వాళ్ల మీద పడి ఎలాగో బ్రతికేయవచ్చు. ఆ విధంగా నువ్వు రోజూ టచ్‌లో వుండే వీలుంటుంది. ఏదో ఒక శుభముహూర్తంలో పొరబాటున నీ కథ ఏ హీరోకైనా, డైరెక్టర్‌కైనా, ప్రొడ్యూసర్‌కైనా వినిపించుకోవచ్చు. కొంపదీసి నీ కథ నచ్చిందో...! నువ్వు ఫిల్మ్‌నగర్ నడిరోడ్డు మీద నక్క తోక తొక్కినట్లే..." అంటూ భగవద్గీతలో కృష్ణుడిలా సినిమా ఫీల్డ్ సీక్రెట్ బోధించాడు చలపతి.

విస్సూకి జ్ఞానోదయమైంది. వెంటనే చలపతి రికమండేషన్‌తో 'చిత్రవిచిత్రం' సినిమా పత్రికలో రిపోర్టర్‌గా చేరిపోయాడు.

అలా చేరిన విస్సూ ఉత్సాహంతో పాల్గొన్న మొదటి సినిమా ప్రారంభోత్సవ వేడుక ప్రెస్ మీట్‌లో ప్రతి విషయాన్నీ ఆసక్తితో గమనించడం మొదలుపెట్టాడు. ప్రారంభోత్సవ కార్యక్రమం పూర్తయిన వెంటనే సపరేట్‌గా ఏర్పాటు చేయబడిన ఒక టెంట్‌లో ప్రెస్‌మీట్ కార్యక్రమం ప్రత్యేకంగా ఉంటుంది.

* * *

కొద్ది నిమిషాల తర్వాత ప్రెస్‌మీట్ ప్రారంభ మైంది.

ముందుగా ప్రొడ్యూసర్ దశకంఠరావ్ గొంతు సవరించుకుని ఎదురుగా కూర్చుని ఉన్న ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా వారివైపు చూసి చిన్నగా దగ్గి ఎలక్ట్రానిక్ మీడియా వారి పది మైకుల్నీ ఒక గుత్తిలా రెండు చేతులతో పట్టుకొని "పాత్రికేయ మిత్రులందరికీ నమస్కారం. మా దశకంఠా ప్రొడక్షన్స్ బ్యానర్ మీద ఈ రోజు ప్రారంభించబడి ఇంకా పేరు పెట్టని ప్రొడక్షన్ నెం. 7 ఈ రోజే గౌరవనీయ మంత్రి గారి చేతులమీదుగా క్లాప్ కొట్టబడి, మా శ్రేయోభిలాషి, ప్రముఖ ఫైనాన్షియర్ మనీచంద్‌గారు స్విఛాన్ చేయగా ముహూర్తపు షాట్ చిత్రీకరించడం జరిగింది. ఈ సందర్భంగా మా హీరో అమరేష్ గారికి, హీరోయిన్ సఖియా గారికీ, డైరెక్టర్ సత్యజిత్‌గారికీ నమస్కారాలు, కృతజ్ఞతలు..." ఇంకా ఏదో చెప్పబోయాడు.


"సినిమా కథేంటి సార్?" వినిపించిందో కంఠం. అందరి చూపులూ ఆ కంఠం వైపు తిరిగాయి. అది కొత్తగా వచ్చిన సినీ విలేఖరి విస్సూ కంఠధ్వని. ప్రక్కనే ఉన్న చలపతి అతని వైపు గుర్రుగా చూసాడు.

"కథంటూ ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఇంత గొప్ప హీరో, హీరోయిన్ కాంబినేషన్‌లో గొప్ప చిత్రమే అవుతుంది. ఇక మిగతా విశేషాలు మా డైరెక్టర్ సత్యజిత్‌గారు వివరిస్తారు" అని చెప్పి డైరెక్టర్ సత్యజిత్‌కి మీడియా మైకుల గుత్తిని అందించాడు దశకంఠరావ్. మైకుల గుత్తిని రెండు చేతులతో పదిలంగా పట్టుకున్న డైరెక్టర్ సత్యజిత్ గొంతు సవరించుకున్నాడు. అందరి చూపులు, కెమెరాలూ అటు వైపు తిరిగాయి.

"కథా... కథా... అంటుంటారు. అసలు కథ ఉంటేనే సినిమా తీయాలని రూలేమైనా ఉందా? ఈ సందర్భంగా మనమిపుడు కథలతో



ఇందూరు భారతి, నిజామాబాద్ జిల్లా సాహితీ సంస్థల సమాఖ్య ద్వారా 7-5-2009 న రచయిత శ్రీ అంబల్ల జనార్ధన్ గారికి 'ఆత్రేయ సాహితీ' పురస్కారం. చిత్రంలో ఈర్ల రాజేందర్, రాంబత్రి గంగాధర్, వి.పి. చందన్‌రావు, అమరేశ్వర్, కందాళై రాఘవాచార్య, అంబల్ల జనార్ధన్, కొండా రాజశేఖర్‌గౌడ్, చింతల గంగాదాస్, యశ్వంత్‌రెడ్డి, ఓంకార్.




సినిమాలు నిర్మించే కాలం చెల్లిపోయిందని సవినయంగా మనవి చేసుకుంటున్నాను. సినిమా పూర్తయిన తరువాత కథ దానంతట అదే ఏర్పడుతుంది. అసలింత పెద్ద కాంబినేషన్ గురించి మీరు ఆలోచించండి. అయినా ఈ ప్రెస్‌మీట్ ద్వారా తెలియజేసేదేమిటంటే ఒకటీ, రెండు షెడ్యూల్స్ షూటింగ్ పూర్తయ్యాక మేమంతా కలిసి కథా చర్చలు ప్రారంభిస్తాం" చెప్పాడు డైరెక్టర్ సత్యజిత్.

"అసలు కథ లేకుండా రెండు షెడ్యూల్స్ షూటింగ్ ఎలా చేస్తారు సార్?" ఈసారి విస్సు కాస్త పెద్దగానే ప్రశ్నించాడు. కొందరు విసుగ్గా చూసారు. మరికొందరు గుర్రుగా చూసారు అతనివైపు. చలపతి కళ్లతోనే విస్సుని ఉరిమాడు.

ప్రొడ్యూసర్ దశకంఠరావ్ తల గోక్కున్నాడు. డైరెక్టర్ సత్యజిత్ మాత్రం తన బుల్లి పిల్లి గడ్డాన్ని ఒక చేత్తో నిమురుకుంటూ, మైకుల్ని మరో చేత్తో గట్టిగా పట్టుకున్నాడు. అసలు కథంతా ఈ గెడ్డంలోనే ఉన్నదన్నంత ప్రశాంతంగా ఉన్నాడు. ఆ తర్వాత అటు, ఇటు చూసాడు. హీరోయిన్ సఖియ ఫైనాన్షియర్ మనీచంద్‌తో జోకులేస్తూ నవ్వుతోంది. హీరో అమరేష్ కెమెరామన్ కె.కె. తో తీయాల్సిన షాట్స్ గురించి చర్చిస్తున్నాడు.

"మా పిక్చర్‌లో ఓ ఐటమ్ సాంగ్ ఉంది. ఆ పాటని ఇండియా సెక్స్‌బాంబ్ అయిన గుమ్ గుమ్‌ఖాన్ మీద ముంబై దిల్‌రుబా స్టుడియోలో ఓ భారీ సెట్టింగ్ వేసి షూట్ చేయాలని ప్లాన్ చేస్తున్నాం. ఇక హీరోహీరోయిన్స్‌పై రొమాంటిక్ సీన్స్ హైదరాబాద్‌లోని అన్ని గల్లీలలో తీస్తాం" చెప్పాడు సత్యజిత్.

"అది సరే సార్... ఈ సినిమాకు రైటర్ ఎవరు? కథేమిటో టూకీగా చెబితే రాసుకుంటాం" మళ్లీ అడిగాడు విస్సు. తన కళ్లజోడుని సరిచేసుకుంటూ. అది గమనించిన హీరో అమరేష్ విస్సూకేసి సీరియస్‌గా చూసాడు. డైరెక్టర్ సత్యజిత్ కూడా పళ్లు పటపటా కొరికి తిరి

చిద్విలాసంగా నవ్వుతూ –

"ఈ సినిమాకు కథ... మాటలు... పాటలు ... సంగీతం... ముఖ్యంగా స్క్రీన్‌ప్లే... డైరెక్షన్ అన్ని శాఖలూ నేనే చూసుకుంటున్నాను. అందుకే నేను జీవితంలో ది గ్రేట్ సత్యజిత్‌రాయ్ అంతటి గొప్పవాడిని కావాలని నా అసలు పేరుని వదిలేసి తెలుగు చిత్రసీమకో 'సత్యజిత్' నయ్యాను" చెప్పాడు.

# AVM లిటిల్ స్టోరీస్



## వ్యాపార చిట్కా

లాల్ అనే మార్వాడీ బొంబాయి నుంచి వచ్చి విజయవాడలో ఫ్యాన్సీ షాపు ప్రారంభించాడు.

తనకి విజయవాడ కొత్త కదా, అందువల్ల పక్క షాపు ఓనర్‌ని కలిసి, మీకు తెలిసిన పెయింటర్ చేత మా షాపుకి బోర్డ్ రాయించమని కోరాడు! పెయింటర్ వచ్చాడు "లాల్ ఫ్యాన్సీ స్టోర్స్" అని బోర్డ్ రాసి వెళ్లాడు. కార్పెంటర్‌ని పిల్చి బోర్డ్ బిగించమన్నాడు. చిన్న పనేగదా అని కార్పెంటర్ కావాల్సిన సామాన్లు ఇచ్చి తన దగ్గర పనిచేసే కుర్రాణ్ణి పంపాడు. ఆ కుర్రాడు బోర్డ్ బిగించి వెళ్లాడు.

ఆ బోర్డ్ చూసి చాలామంది ముసి ముసి నవ్వులు నవ్వుకుంటూ వెళ్తున్నారు. ఆ విషయం లాల్ గమనించాడు. కానీ అలా ఎందుకు జరుగుతోందో అర్థం కాలేదు.

అలా నెల రోజులు గడిచింది. ఒక రోజు తెలుగు భాషాభిమాని ఒకరు ఆ బోర్డ్‌ని గమనించి కోపంతో "ఏమయ్యా మా వూరులో వ్యాపారం కోసం వచ్చి మా భాషనే తలక్రిందులు చేస్తావా!?"

"మాఫ్ కీజీయే సాబ్! ఆ విషయం నేను వారం క్రితమే గమనించా!"

"మరెందుకు సరి చేయలేదు!?"

"నేను ఈ ఊరికి కొత్తగా వచ్చా!"

"అయితే!"

"నా వ్యాపారానికి ప్రచారం కావాలిగా!"

"బోర్డ్ తిరగేసి బిగిస్తే వస్తుందా!?"

"ఆ వచ్చింది... ఆ బోర్డ్ చూసి చాలామంది వచ్చి నాకు చెప్పడం, అలాగే షాపులోకి తొంగి చూసి ఏదో ఒకటి ఖరీదు చేయడం జరుగుతోంది. అందుకని...!"

ఆ భాషాభిమాని చల్లబడి తాను కూడా కావలసినవి ఖరీదు చేసి నవ్వుకుంటూ వెళ్లాడు!

"కొన్నాళ్ల తర్వాత బోర్డ్ సరి చేశారు!" ●

"అవునవును... ఆ మధ్య డైరెక్టర్ సత్యజిత్ గారు నాకో కథ చెప్పారు. ఆ కథ నచ్చి... వెంటనే ఈ సినిమా ప్రారంభించాను..." మధ్య లో కలుగజేసుకుని వివరణ ఇచ్చాడు ప్రొడ్యూసర్.

"అదే... ఆ కథ ఏమిటో టూకీగా చెప్పండి" పట్టువదలని విక్రమార్కుడి వియ్యంకుడిలా అడిగాడు విస్సు. ఈసారి దశకంఠరావ్ ఏడుపు ముఖం పెట్టాడు. మిగతా విలేకర్లు విరుచుకుపడేట్లు విస్సూ వైపు చూసారు. ఈసారి హీరో అమరేష్ మైకుల గుత్తి అందుకున్నాడు.

"గుడ్‌మార్నింగ్ ఎవ్విరిబడీ... ఈ సినిమాలో నా కేరెక్టర్ గురించి చెప్పను. సస్పెన్స్. కానీ గత సంవత్సరం ఇండస్ట్రీని గజగజలాడించిన 'కిరికిరి' సినిమా కన్నా నాలుగు రెట్లు ఎక్కువ హిట్ అవుతుంది మా సినిమా. ఈ సినిమాలో హీరోయిన్ సఖియాకూ నాకూ మధ్య ఉండే రొమాన్స్ హాలీవుడ్ స్థాయిలో ఉంటుంది..." చాలా హుషారుగా చెప్పాడు అమరేష్.

"స్టోరీ గురించి రెండు లైన్లు...?" మళ్లీ విస్సూ ప్రశ్న.

"ఐ డోన్ట్‌నో..." అని చెప్పేసి, కోపంగా మైకుల గుత్తిని హీరోయిన్ సఖియాకి అందించాడు హీరో అమరేష్. సఖియా నోరంతా తెరిచి నాలుగుసార్లు అతిగా నవ్వి గొంతు విప్పింది.

"మై ప్రొడ్యూసర్... మై డైరెక్టర్... మై హీరో... మై ఫైనాన్షియర్ అండ్ మై ఫ్యాన్స్... దిస్ మూవీ ఈజె వెరీ ఇంట్రెస్టింగ్ సబ్జెక్ట్. ఇట్స్ బిగ్ కాంబినేషన్. మై కేరెక్టర్ ఈజె బ్యూటిఫుల్ రోల్... థ్యాంక్స్ టు ఆల్..." అంటూ తెలుగు వచ్చినా ఇంగ్లీష్‌ని ముక్కలు, ముక్కలుగా మాట్లాడుతూ మధ్యమధ్యలో రెండు మూడు రకాలుగా నవ్వి ఫొటోలకు ఫోజులివ్వసాగింది సఖియా.

అందరూ హీరోయిన్ వైపు తృప్తిగా చూసారు. ఫైనాన్షియర్ మనీచంద్ మాత్రం తన్మయత్వంగా చూడసాగాడు. అంతటితో ప్రెస్‌మీట్ ముగిసింది. వెళ్లబోయేముందు ప్రొడక్షన్ మేనేజర్ విలేకర్లందరికీ డిన్నర్ పార్టీ ఏ రెస్టారెంట్‌లో అరేంజ్ చేయబడిందో ఎనౌన్స్ చేసాడు. విలేకర్లందరూ లొట్టలువేసారు. విస్సూ మాత్రం అసంతృప్తిగా పెన్ను విదిలించాడు.

* * *

బాగా ఖరీదైన రెస్టారెంట్‌లో సినీ విలేకరులందరికీ గ్రాండ్‌గా కాక్‌టైల్ పార్టీ అరేంజ్ చేయబడింది. ఆ పార్టీ తాలూకు బిల్ ప్రొడ్యూసర్ దశకంఠరావ్ ఆఫీసుకు వెళుతుంది. ఇది చాలా మామూలుగా ఇండస్ట్రీలో జరిగిపోయే విషయమే. విలేకర్లంతా హాజరయ్యారు.

"ఏం తీసుకుంటావ్?" అడిగాడు చలపతి.

"నాకు లిక్కర్ అలవాటు లేదు. కూల్‌డ్రింక్ తీసుకుంటాను" చెప్పాడు విస్సూ.

"చూడు విస్సూ... ఇదంతా సినీ మాయా ప్రపంచం. ఇక్కడ ఎవరి డబ్బు ఎక్కడి నుంచి ఎక్కడికొస్తుందో, ఎవరి డబ్బు సినిమాగా ఎవరి పేరుతో తెరమీద ఖర్చయిపోతుందో... ఎవరికీ అంతుబట్టని విషయం. ఈ ఫీల్డ్‌లోకి వచ్చిన కొత్తలో నేనూ నీలాగే లక్ష సందేహాలు ఉన్నవాడినే" విస్కీలో సోడా కలుపుకుంటూ చెప్పాడు చలపతి.

"అది కాదు బావా... గ్రాండ్ గిఫ్టులు, గ్రాండ్‌గా ప్రారంభోత్సవాలు, గ్రాండ్‌గా ఇలా కాక్‌టైల్ పార్టీలూ బాగానే ఉన్నాయి సరే... అసలు సినిమా కథ ఏమిటో వ్రాసుకోకుండానే షూటింగా?" బోలెడు ఆశ్చర్యంగా అడిగాడు విస్సు.

"కథలు కావాలంటే పత్రికలు చూడాల్సిందే

గానీ... సినిమాలు అందులోనూ తెలుగు సినిమాల్లో కాదు" విస్కీ గొంతులో పోసుకుంటూ చెప్పాడు చలపతి.

"మనకు ఎంతోమంది కథా రచయితలున్నారు. వారిచేత రాయించుకోవచ్చు కదా!" అడిగాడు విస్సు.

చలపతి విసురుగా లేచి విస్సు చేయి పట్టుకుని ఆ ప్రక్కన ఉన్న వేరే టేబుల్ దగ్గరకు తీసుకెళ్లి కూర్చోబెట్టాడు. ఆ టేబుల్ దగ్గర ఓ పండిపోయిన వృద్ధుడు, ఓ మధ్య వయసున్న వ్యక్తి కూర్చొని చాలా వేగంగా మందు కొడుతున్నారు.

"సార్! శివానందంగారూ... వీడు నా ఫ్రెండ్ ప్లస్ రెలెటివ్. మన 'చిత్రవిచిత్రం'లో ఈ మధ్యనే జాయిన్ అయ్యాడు. ఉదయం మీరూ చూసే ఉంటారు. సినిమా కథల గురించి ఒకటే గొడవ. పత్రికల్లో కొన్ని కథలు రాసాడులెండి..." అంటూ పరిచయంతో పాటు విషయమూ వివరించాడు చలపతి.

చిత్ర పరిశ్రమలో సీనియర్ విలేకరి శివానందం మాట్లాడకుండా మరో రెండు పెగ్గులు మందుకొట్టాడు. ఆ తర్వాత విస్సూకేసి చూస్తూ "ఏంటి బాబూ కథా? ఈ సినిమా రంగంలో అన్నీ వుంటాయి కానీ సక్రమమైన కథలుండవు. కథలు రాసే వాళ్లని, రాయాలని వచ్చేవాళ్లనీ ఇండస్ట్రీ మర్చిపోయి చాలా ఏళ్లయింది. ఇపుడంతా దిగుమతే. రీమేకులు చేయడం లేదా తెలివిగా కాపీ కొట్టేయడం. ఒక భాషనేమిటి...? ఇంగ్లీష్, తమిళ్, మళయాళం, హిందీ, ఒరియా, బెంగాలీ ఆఖరికి చైనా నుంచైనా సీక్రెట్‌గా సీడీల్లోంచి తెలివిగా తెలుగు సినిమా తయారు చేసెయ్యడం..." ఆపి తిరిగి మందు కొట్టి మళ్లీ మొదలుపెట్టాడు శివానందం.

"ఇక్కడికి రచయితగా వచ్చిన వారెవ్వరూ నిలబడలేక పాదరసంలా మరో వృత్తిలోకి జారిపోతుంటారు. ఎందుకంటే ఇక్కడందరూ కథకులే. లైట్‌బోయ్ దగ్గర్నుంచి స్టంట్‌మాస్టర్ దాకా ఎవరైనా కథ తయారుచేయగలరు. పోయిన సంవత్సరం వందల కోట్లు ఖర్చుచేసి వంద సినిమాలు తీసారు. ఎక్కడా ఎవరూ కథకు ప్రాధాన్యం ఇవ్వలేదు. ఎవరి వంట వారు వండారు. లాటరీ కొట్టినట్లు నాలుగు సినిమాలు ఆడాయి. అందులో ఒకటి సూపర్ డూపర్ హిట్. విశేషం ఏమిటంటే బాగా ఆడిన సినిమాల్లో అసలు కథే ఉండదు. నిర్మాతలు దానిని దృష్టిలో పెట్టుకుని సినిమాలు తీయడానికి ఎగబడుతుంటారు..." చెప్పి అలసిపోయిన సీనియర్ విలేకరి శివానందం ఆబగా మళ్లీ మందు తాగాడు.

"అసలు నీకో సీక్రెట్ చెబుతాను విను. మేమందరం కూడా పత్రికల్లో కథలు రాసి, ప్రైజులు కొట్టిన వాళ్లమే. చివరికి ఇదిగో ఇలా మిగిలాం..." అంటూ మధ్యవయస్సున్న మరో విలేకరి చెప్పాడు.

విస్సూ అనబడే కథా రచయిత విశ్వనాథంకి జ్ఞానోదయమైంది. అక్కడున్న ఖాళీ గ్లాసు అందుకుని పోయమన్నట్లు చలపతి వైపు చూసాడు. చలపతి ఆనందంగా మందుపోసి సోడా కలిపాడు.

'ఈసురోమనే కథలు ఉంటే ఇండస్ట్రీ ఏ గతి బాగుపడునోయ్...' అనుకుంటూ గ్లాసులోని విస్కీ గొంతులోకి ఒంపుకున్నాడు విస్సు. మిగతావాళ్లు 'శెభాష్' అన్నట్లు సంతోషంతో చప్పట్లు కొట్టారు. అలా ఓ మంచి కథకుడైన విస్సు అస్త్రసన్యాసం చేసి ఇండస్ట్రీలో ఓ 'మందు భాగ్య'డైపోయాడు. ●